మహనీయుడు వివేకానందుడు

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్
- వికారాబాద్ జిల్లాలో ఘనంగా నివాళి

తాండూరు రూరల్, జనవరి 12: స్వామి వివేకానంద మహనీయుడని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలంలోని చెంగోల్, పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చెడుమార్గాన్ని వదిలి.. మంచి మార్గంలో నడవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్‌ముదిరాజ్, డాక్టర్ సం పత్, బాల్‌రెడ్డి, జన్నె నాగప్ప, శ్రీనివాస్, హెచ్ఎం నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఔన్నత్యాన్ని చాటిన..

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద అని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలో ఉన్న వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీప, ఉపాధ్యాయు లు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజన్‌గౌడ్, వివేక్‌సేవా సమితి అధ్యక్షులు వీరభద్రప్ప, శ్రీశైలం, భాను, హ రీశ్, నరేశ్, అఖిల్, బాలు, నర్సింహులు, శేఖర్ పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట, జనవరి 12 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని యువజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో శ్రీహరిగౌడ్, పవన్‌కుమార్, మల్లేశం, వినోద్‌కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రభాకర్, శ్రీహరి, సాయికు మార్, గోవర్ధన్, విష్ణు, శ్రీధర్, పలు గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

దోమ, జనవరి 12 : యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఉప సర్పంచ్ బుగ్గయ్య, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు గోవర్ధన్ అన్నారు. మండలంలోని అయినాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని వారు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాబయ్య, వెంకట్‌రాములు, ఆనంద్, వెంకటేశ్ , పాండు, సలీం, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు దిక్సూచి వివేకానందుడు

పరిగి, జనవరి 12: స్వామి వివేకానంద యువతకు దిక్సూచి అని పలువురు పేర్కొన్నారు. వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పరిగిలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానందుడికి నివాళులర్పించిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతికిరణ్, ఎంఈవో హరిశ్చంద్ర, జేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బాబయ్య, గౌరవాధ్యక్షుడు శ్రీశైలం, అనిల్‌కుమార్, రమేశ్, చంద్రమోహన్, శ్రీశైలం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమర్‌నాథ్, శ్రీశైలం, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులున్నారు.

కులకచర్లలో..

కులకచర్ల, జనవరి 12 : వివేకానంద అడుగుజాడల్లో యువత పయనించి ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం కులకచర్ల, చౌడాపూర్ మండలాలతోపాటు ఇప్పాయిపల్లి, ఘనాపూర్, బండవెల్కిచర్ల గ్రామాల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కులకచర్ల మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం దగ్గర స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కులకచర్ల మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ కులకచర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మహిపాల్, వెంకటయ్యగౌడ్, స్వామి, శ్రీశైలం, వెంకట్‌రాములు, హరికృష్ణ, వివేకానంద యువజన సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వివేకానందుడి స్ఫూర్తిని కొనసాగించాలి

మోమిన్‌పేట, జనవరి 12: నా దేశం–నా భవిష్యత్తు అని పిలుపునిచ్చిన వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సా గాలని ఎస్ఐ విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండలంలోని టేకులపల్లి బస్టాండ్ చౌరస్తాలో వివేకానందుడి విగ్రహానికి మోమిన్‌పేట సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులతో కలిసి ఎస్ఐ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాయిస్, యువజన సంఘాల సభ్యులు నగేశ్, శ్రీనివాస్, సత్యనారా యణ, మల్లేశం, వెంకట్‌రెడ్డి, రవీందర్, అడివయ్య, బాల్‌రాజ్, రమేశ్, పాండు, శ్రీశైలం,సురేందర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, శివారెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు, జనవరి 12: మండలంలోని నాగారం, హరిదాస్‌పల్లి, నాగసముందర్, అంతారం గ్రామా ల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగా రం గ్రామ పెద్దలు వీరేందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింహులు, చందర్, సూర్యకాంత్, యాదయ్య, శ్రీను, రవి, బసప్ప, మల్లారెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్, జనవరి 12 : యువత వివేకానందుడి అడుగుజాడ ల్లో ముందు కు సాగాలని పెద్దేముల్ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో వివేకానంద జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు నర్సింహు లు, ఫయాజ్, పాండు, రంగయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

వికారాబాద్, జనవరి 12: వివేకానంద జయంతిని వికారా బాద్ స్వామి వివేకానంద గురుకుల్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్, యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. నగర సంకీర్తన ర్యాలీ ఎన్నెపల్లి నుంచి గ్రంథాలయం మీదుగా అలంపల్లి రోడ్డు వరకు సాగింది. ఇందులో యజ్ఞ ఫౌండేషన్ చైర్మన్, మాశారదా దవా ఖాన డైరెక్టర్ డాక్టర్ రాజ శేఖర్, యజ్ఞ అధ్యక్షుడు డాక్టర్ యు జ్వల్‌రాజ్, సదానందరెడ్డి, గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.

చెంగోల్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్

పరిగి : వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్, నాయకులు

దోమ : అయినాపూర్‌లో వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న యువకులు

కులకచర్ల : వివేకానంద జయంతిలో పాల్గొన్న వివేకానంద యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు, నాయకులు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెండింగ్ పనులపై దృష్టి సారించాలి

తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 12: మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థతోపాటు రోడ్లు, ఇతర అభివృద్ధి పనులపై దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

తాండూరు రూరల్, జనవరి 12 : ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో ఎమ్మెల్యేను ముస్లిం సోదరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకోసం నాలుగుశాతం రిజర్వేషన్లను అమలు చేసిందని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్, కుర్షిద్, డాక్టర్ సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే..

యాలాల, జనవరి 12 : నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా.. ఆరోగ్యంగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరుకున్నట్లు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవనూరు గ్రామంలో జరిగిన ఎల్లమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళీగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను భద్రపరిచే విధానాన్ని పరిశీలిస్తున్న డీపీవో తరుణ్‌కుమార్, డిప్యూటీ సీఈవోలు

దరఖాస్తులను సీల్ వేసి భద్రపర్చాలి

డీపీవో తరుణ్‌కుమార్, డిప్యూటీ సీఈవో సుభాషిణి

వికారాబాద్, జనవరి 12 : ప్రజాపాలన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసిన తర్వాత వాటిని గ్రామాలవారీగా ఎలా భద్రపరుస్తున్నారో డీపీవో తరుణ్‌కుమార్, డిప్యూటీ సీఈవో సుభాషిణి శుక్రవారం వికారాబాద్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. రిజిస్టర్లలో ఏ విధంగా ఎంట్రీ చేస్తున్నారు..? ఆన్‌లైన్ నంబరు ఫాంపై రాశారా లేదా..? దరఖాస్తుల వివరాలను కంప్యూటర్‌లో సరిగ్గా ఎంట్రీ చేస్తున్నారా..లేదా..? అని అన్ని విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సక్రమంగా ఉన్న వాటిని సీల్ చేసి ప్రత్యేక గదిలో భద్రపర్చాలని సిబ్బందికి సూచించారు. కాగా వికారాబాద్ మండలంలో 9,346 దరఖాస్తులు వచ్చాయని.. వాటిని కంప్యూటరీకరించి.. గ్రామాలవారీగా రిజిస్టర్లలో ఎంట్రీ చేసి సీల్ వేసి భద్రంగా ఉంచుతున్నట్లు వికారాబాద్ ఎంపీడీవో సత్తయ్య తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి

బొంరాస్‌పేట, జనవరి 12 : ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ శుక్రవారంతో పూర్తయినట్లు ఎంపీడీవో వెంకన్‌గౌడ్ తెలిపారు. బొంరాస్‌పేట, దుద్యాల మండలాల నుంచి 16,365 ప్రజాపాలన దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయన్నారు. వాటిని ఆపరేటర్లు కంప్యూటర్లలో ఎంట్రీ చేసి పెట్టెల్లో భద్రపర్చినట్లు చెప్పారు.

బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

బొంరాస్‌పేట, జనవరి 12 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాలో తప్పులేకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారి పేర్లు, ఇతర ప్రాంతాల్లో శాశ్వతంగా నివాసంముంటున్న వారి పేర్లు, డూప్లికేట్ పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ, వాలీబాల్ పోటీలు

బొంరాస్‌పేట, జనవరి 12: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని చౌదర్‌పల్లిలో శనివారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు మండల స్థాయి కబడ్డీ, తాలూకా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు యువకులు తెలిపారు. కబడ్డీకి రూ.500, వాలీబాల్‌కు రూ.600 చెల్లించి పోటీల్లో పాల్గొనాలన్నారు. కబడ్డీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ. 8వేలు, రెండోబహుమతిగా రూ.4 వేలు, వాలీబాల్‌లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ. 15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మాడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పూడూరు, జనవరి 12 : తెలంగాణ మాడల్ స్కూల్‌లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. మండలంలోని ఎన్కెపల్లి గ్రామ పరిధిలోని మన్నెగూడ–వికారాబాద్ రోడ్డులో ఉన్న మాడల్ స్కూల్‌లో 2023–24 ఏడాదికిగాను ఆరో తరగతి ప్రవేశంతోపాటు ఏడు నుంచి టెన్త్ వరకు ఉన్న ఖాళీ సీట్లకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తాండూరు రూరల్, జనవరి 12 : తాండూరు పట్టణంలోని విద్యాభారతి స్కూల్‌లో 2001–2002లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు శుక్రవారం పట్టణంలోని గ్రాండ్ హోటల్‌లో అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువుల పాదాలకు పూజలు చేసి, ఘనంగా సన్మానిం చారు. గత స్మృతులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నారాయణగౌడ్, శ్రీనివాస్, భాస్కర్, ఉదయ్‌కుమార్, హనుమంతు, లలిత, శివలీల, గంగమ్మ, స్వరూప, గీత, ఉమా, చంద్రకళ, శశిరేఖ, బసమ్మ పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో

కొడంగల్, జనవరి 12 : యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్ అన్నారు. శుక్రవారం సిద్ధార్థ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వివేకానందుడు ప్రపంచంలోని ప్రతి యువకుడికీ ఆదర్శమన్నారు. అనంతరం విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యావంతుల వేదిక, కిసాన్‌బంధు ఆధ్వర్యంలో పదేండ్లుగా అనాథ చిన్నారులకు అండగా నిలుస్తూ..చదువులతోపాటు మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా కొడంగల్ ప్రాంతంలోని ఆరుగురు అనాథ చిన్నారులకు ఉచితంగా దుస్తువులతోపాటు నిత్యావసరాలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మానవతాదృక్పథంతో డిప్యూటీ డీఎంహెచ్‌వో అనాథ చిన్నారులను ఆదుకునేందుకు రూ.20 వేలు అందించడంపై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి కొడంగల్ ప్రధాన కార్యదర్శి ఆనంద్, కన్వీనర్ గోపాల్, తాండూరు మొల్ల కళావేదిక అధ్యక్షుడు వెంకట్, వంశీరాజ్, కన్నయ్య, చిన్నారులు గణేశ్, పూజ, శ్రావణి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు నూతన దుస్తువులు అందిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్

20, 21 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

- వికారాబాద్, తాండూరు ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాస్‌రావు
- 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా పేర్లు నమోదు చేయించుకోవాలని సూచన

పరిగి : సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి

పరిగి, జనవరి 12 : ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20, 21 తేదీల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి తెలిపారు. శుక్రవారం పరిగిలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ వరకు 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం ఈనెల 20, 21 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాల్లో దరఖాస్తులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవిందరావు, తహసీల్దార్ ఆనంద్‌రావు, నాయబ్ తహసీల్దార్లు శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన యువతీయువకులు..

తాండూరు రూరల్, జనవరి 12: 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ముసాయిదా ఎన్నికల ఓటరు జాబితాను పరిశీలించి అభ్యంతరాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఎన్నికల స్పెషల్ క్యాంపును నిర్వహించనున్నామని, దీన్ని పార్టీల నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరి 1, 2024 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, మునీరోద్దీన్, వెంకటస్వామి, ఏవో మహేశ్‌గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఆర్ఐ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

వేడుకగా అక్షింతల వితరణ

బొంరాస్‌పేట, జనవరి 12 : అయోధ్యలో ఈ నెల 22వ తేదీన శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ సం దర్భంగా అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను శుక్రవారం బొంరాస్‌పేటలో పండుగ వాతావరణంలో భక్తులు ప్రతి ఇంటికీ తిరిగి పంపిణీ చేశారు. అక్షింతలతో పాటు శ్రీరాముడి చిత్రపటాన్ని కూడా అందించారు. 22న ప్రాణప్రతిష్ఠ జరిగే సమయంలో ఇంట్లో పూజలు చేసి అక్షింతలను తలపై చల్లుకోవాలని ప్రజలకు సూచించారు.

అక్రమ ఇసుక నిల్వలు సీజ్

బొంరాస్‌పేట, జనవరి 12 : మండలంలోని మహాంతిపూర్ గ్రామానికి సమీపంలో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. కాగ్నా వాగు నుంచి కొన్ని రోజులుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది శుక్రవారం మహాంతిపూర్ వెళ్లి గ్రామానికి సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ ..

కులకచర్ల, జనవరి 12 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు కులకచర్ల ఎస్ఐ శ్రీశైలం తెలిపారు. మండలంలోని చాపలగూడెం గ్రామ సమీపంలో ఎలాంటి అనుమతుల్లేకుండా కామునిపల్లి గ్రామానికి చెందిన బాలు అనే వ్యక్తి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని పీఎస్‌కు తీసుకొచ్చినట్లు చెప్పారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ధారూరు, జనవరి 12 : ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు శ్మశానవాటిక నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని ధారూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాంనారాయణ డిమాం డ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గతంలో ముదిరాజ్(బీసీ) లకు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.465లో ఇచ్చిన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఇనుప కడీలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ భువనేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో నాయకులు అంజయ్య, నారాయణ, ఎల్లప్ప, రవి తదితరులున్నారు.

పండుగకు గ్రామాలకెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి

పూడూరు, జనవరి 12 : సంక్రాంతి పండుగకు ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని చన్గోముల్ ఎస్ఐ గిరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాళాలు వేసి వెళ్లే వారు తమ ఇండ్లల్లో విలువైన వస్తువులను ఉంచుకుండా బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలన్నారు. వెళ్లే ముందు ఇరుగుపొరుగు వారికి.. పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. కాగా ఇటీవల మొబైల్ ఫోన్‌ను ఎండి.అబ్దుల్‌మన్న పొగొట్టుకోగా పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి స్వాధీనం చేసుకుని శుక్రవారం బాధితుడికి అందించారు.

ఊరడమ్మకు బోనాలు

మండలంలోని ఇందనూర్ గ్రామంలో ఊరడమ్మ తల్లికి శుక్రవారం గ్రామస్తులు బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.
– కొడంగల్, జనవరి 12

వికారాబాద్ టౌన్ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

వికారాబాద్, జనవరి 12 : వికారాబాద్‌టౌన్ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మిషన్ దవాఖానలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా జోసఫ్, కార్యదర్శిగా నేహెమ్యా, ప్రధాన కార్యదర్శిగా పీటర్, కమిటీ సభ్యులుగా శ్రీనివా స్, పీటర్, సలహాదారులుగా అవినాశ్, డాక్టర్ ఆనంద్ ఎన్నికయ్యారు.

దిర్సంపల్లిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

దోమ : మండలంలోని దిర్సంపల్లి తండాలో శుక్రవారం గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్‌తో కలిసి లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవిందనాయక్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతీలాల్, సునీల్‌నాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌డీఆర్ఎఫ్ మాక్‌డ్రిల్

తాండూరు రూరల్, జనవరి 12 : తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఎన్‌డీఆర్ఎఫ్ బృందం మాక్‌డ్రిల్ నిర్వహించింది. విపత్కర పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎన్‌డీఆర్ఎఫ్ ఎస్సీ దామోదర్ సింగ్ వివరించారు. తుఫాన్, భూకంపాలు, అగ్నిప్రమాదాలు సంబవించినప్పుడు ప్రమాదాల నుంచి ఎలా బయటపడాలో వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.